# 'అరాచకత్వం రాజ్యమేలుతున్నది'

### ఖాకీల కాపలా..
### పీఎస్‌లో బీఆర్ఎస్ నాయకులు

మహేశ్వరం, సెప్టెంబర్ 13 : బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధకాండ అమలు చేస్తుందని మహేశ్వరం ని యోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు మండి పడ్డారు. ఎమ్మెల్యే గాంధీ గూండాగిరితో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి చేస్తే పట్టించుకోని పోలీసులు బీఆర్ఎస్ నాయకుల పైన దమనకాండ కొనసాగిస్తున్నారన్నారు. శుక్రవారం మహేశ్వరం నియోజక పరిధిలో ఉన్న బీఆర్ఎస్ నాయకులను అర్ధ రాత్రి నుంచి అరెస్టులు చేశారన్నారు. రాత్రి సమయంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఇండ్ల ఎదుట ఖాకీలు కాపలా ఉన్నారన్నారు. పోలీస్ స్టేషన్‌కు వస్తామని చెప్పినప్పటికీ బలవంతంగా ఎత్తుక పోయిన్నట్లు బీఆర్ఎస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌కు అరెస్టులు కొత్తేమీ కాదన్నారు. 14 ఏండ్ల పాటు అలుపెరగని పోరాటాలు చేసి రాష్ట్రాన్ని సాధించిన చరిత్ర బీఆర్ఎస్‌కు ఉందన్నారు.

### ప్రజలు గమనిస్తున్నారు..

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. హామీలను నెరవేర్చకుండా దాడులు చేయడం తగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు సరైన సమయంలో గుణపాఠం చెప్తారని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డిని గృహనిర్బంధంలో అరెస్టు చేశారు. మీర్‌పేట పీఎస్ పరిధిలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేశ్ గౌడ్, నాగ శివసాయి, పూరేశ్వర్ రెడ్డి, మహేశ్వరంలో కర్రోళ్ల చంద్రయ్య, సూర్ణ గంటి ఆనందం, సిల్లారెడ్డి, ప్రభాకర్, మంత్రి రాజేశ్, శ్రీనివాస్, సయ్యద్ ఆదిల్ అలీ,నవీన్, చంద్రయ్య, దొడ్డు కృష్ణ, యాదయ్య అశోక్ రెడ్డి, నాదర్‌గుల్‌లో మర్రి జగన్ మోహన్ రెడ్డి, కుమార్ గౌడ్, జంగయ్య, నరేశ్ చారి ఉన్నారు.



వనస్థలిపురం కాంప్లెక్స్‌లో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ యూత్ నాయకులు



నాగోల్ పోలీసుల అదుపులో ఉన్న బీఆర్ఎస్ నాయకులు



సరూర్‌నగర్ పోలీసులు అరెస్టు చేసిన బీఆర్ఎస్ నాయకులు




వనస్థలిపురం పీఎస్‌లో అరెస్ట్ అయిన జిట్టా రాజశేఖర్‌రెడ్డి, చింతల రవికుమార్, శ్రీధర్‌గౌడ్, చాపల శ్రీనివాస్ యాదవ్

వనస్థలిపురం, సెప్టెంబర్ 13 : బీఆర్ఎస్ నాయకులను వనస్థలిపురం పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. తెల్లవారు జామునే నాయకుల ఇండ్లకు వెళ్లిన పోలీసులు అరెస్టు చేసి పీఎస్‌లో నిర్బంధించారు. మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చింతల రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గోని శ్రీధర్‌గౌడ్, చాపల శ్రీనివాస్ యాదవ్, నవీద్, కామళ్ల రవికుమార్, యంజాల రాజేశ్, కిశోర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో అరాచకత్వం రాజ్యమేలుతుందన్నారు. ఓ ఎమ్మెల్యే ఇంటిపై పట్టపగలే దాడి చేస్తే ఇక సామాన్యుడి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.

### రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం..

వనస్థలిపురం మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్‌ను నిరసిస్తూ బీఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. వనస్థలిపురం కాంప్లెక్స్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోందన్నారు. ఎమ్మెల్యే ఇంటిపై దాడి చేసిన వ్యక్తులపై చర్యలేవని ప్రశ్నించారు. నిరసన తెలిపేందుకు వెళ్లేందుకు సిద్ధమైన నాయకులను నిర్బంధించడం దారుణమన్నారు. నిరసన తెలుపడం ప్రజాస్వామిక హక్కన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ నాయకులు నిమ్మల గిరీశ్ గౌడ్, రాంబాబు, కిట్టు, సురేశ్, భరత్ పాల్గొన్నారు.

### రాష్ట్రంలో నియంత పాలన

కందుకూరు : రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ అన్నారు. అక్రమ అరెస్టులు చేయడం సమంజసం కాదన్నారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఇంటిపై దాడిచేసి హత్యయత్నానికి పాల్పడిన ఎమ్మెల్యే గాంధీతో పాటు కాంగ్రెస్ గూండాలను అరెస్ట్ చేసి తమకు న్యాయం చేయకుండా తమను అరెస్టు చేయడం ఎంత వరకు సమంజమని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులతో పాటు బీఆర్ఎస్ నాయకులు కాకి దశరథ ముదిరాజ్, మాజీ సర్పంచ్‌లు తాండ్ర దేవేందర్, పాలెమోని శ్రీహరి, డైరెక్టర్ పొట్టి ఆనంద్, యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్, సోషల్ మీడియా కన్వీనరు బొక్క దీక్షిత్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సురేశ్, జంగయ్య, సుదర్శన్ రెడ్డి,నవీన్‌కుమార్, హన్మంత్‌రెడ్డి, రాఖేశ్‌రెడ్డి, రాఘవేందర్‌గౌడ్, వెంకట్‌రెడ్డిని అరెస్ట్ చేసి పీఎస్‌లో నిర్బంధించారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలనపై దృష్టి పెట్టకుండా నియంత పాలన కొనసాగిస్తున్నట్లు చెప్పారు.




కందుకూరు పీఎస్‌లో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

### ఎల్బీనగర్, నాగోల్ పీఎస్ పరిధిలో..

మన్సూరాబాద్ : బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల అక్రమ అరెస్ట్‌లకు కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని మన్సూరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి హెచ్చరించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ ఇంటి వద్ద బీఆర్ఎస్ తలపెట్టిన మీటింగ్ నేపథ్యంలో ముందస్తుగా శుక్రవారం మన్సూరాబాద్ డివిజన్ పరిధి సెంట్రల్‌బ్యాంకు కాలనీలో నివాసముంటున్న డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డితో పాటు పలువురు కార్యకర్తలను ఎల్బీనగర్ పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా జక్కిడి మల్లారెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీకి పోరాటాలు కొత్త కాదని తెలిపారు. అరెస్టైన వారిలో సిద్దగోని జగదీశ్‌గౌడ్‌తో పాటు పలువురు కార్యకర్తలు ఉన్నారు.



ఎల్బీనగర్ పోలీసుల అదుపులో మన్సూరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మల్లారెడ్డి

**నాగోల్ పీఎస్ పరిధిలో...**

బండ్లగూడ, కృషినగర్‌లో నివాసముంటున్న పి.కౌశిక్‌తో పాటు పలువురిని పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. కౌశిక్ , సందీప్ మాట్లాడుతూ.. ప్రజాపాలన ముసుగులో సీఎం రేవంత్‌రెడ్డి నియంత పాలన కొనసాగిస్తున్నాడని తెలిపారు.

### అరెస్ట్ అప్రజాస్వామిక చర్య

చంపాపేట : ప్రభుత్వం బీఆర్ఎస్ శ్రేణులను ఎక్కడికక్కడ అరెస్టులు చేయించి ఠాణాల్లో నిర్బందించడం అప్రజాస్వామిక చర్య అని బీఆర్ఎస్ చంపాపేట డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఇ శుక్రవారం తమ ఇండ్ల ఎదుట పోలీసుల పహారా పెట్టి, తనతో పాటు పలు ప్రాంతాల్లోని బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి సరూర్‌నగర్ ఠాణాలో నిర్బంధించినట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. అరెస్టు అయిన వారిలో ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి, లింగోజిగూడ డివిజన్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు తిలక్‌రావు, సరూర్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ సలీం, గడ్డన్నారం నాయకుడు రమణారెడ్డి ఉన్నారు.




మహేశ్వరం పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు



మీర్‌పేట పోలీస్ స్టేషన్‌లో.. బీఆర్ఎస్ నాయకులు భూపేశ్ గౌడ్, తదితరులు



నాదర్‌గుల్‌లో అరెస్టు అయిన బీఆర్ఎస్ నాయకులు

## సీతారాం ఏచూరి మృతి తీరని లోటు



సీపీఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి తీరని లోటని పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యుడు డి.రాంచందర్ విచారం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి బుడ్డీరపు శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు అంకగాల్ల కుమార్, బుట్టి బాల్‌రాజ్, రావిచెట్టు చందు, నర్సింహ, కృష్ణ, ప్రభాకర్, అంజయ్య, బాల్‌రాజ్, మిద్దె యాదయ్య పాల్గొన్నారు.

**- కందుకూరు**

## రేపు ప్రవక్త జీవిత విశేషాలపై ప్రదర్శన




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జమ్హాతే ఇస్లామీ హింద్ ప్రతినిధులు

సైదాబాద్, సెప్టెంబర్ 13 : మిలాద్ ఉన్ నబి ఉత్సవాల్లో భాగంగా జమ్హాతే ఇస్లామీ హింద్ మలక్‌పేట శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జాకీర్‌హుస్సేన్ కాలనీలోని మహారాజా ఫంక్షన్ హాల్లో మహ్మద్ ప్రవక్త జీవిత విశేషాల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు మలక్‌పేట శాఖ అధ్యక్షుడు మహ్మద్ ముజిబుల్ హలా తెలిపారు. శుక్రవారం సైదాబాద్‌లోని జమ్హాతే ఇస్లామీ హింద్ కార్యాలయంలో మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. కార్యాక్రమాన్ని జమ్హాతే ఇస్లామీ హింద్ తెలంగాణ రాష్ట్ర నాయకుడు మహ్మద్ అజారుద్దీన్, మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల, జమ్హాతే ఇస్లామీ హింద్ హైదరాబాద్ జిల్లా నాయకులు మహ్మద్ ముబాషీర్ అహ్మద్ ప్రారంభిస్తారని తెలిపారు. '' సీరత్ ఎక్స్ పో-2024'' పేరుతో జరిగే ప్రదర్శనలో ప్రవక్త బాల్యం, వివాహం, సామాజిక జీవితం, బోధనల మోడళ్లు, డాక్యుమెంట్ ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రవక్త జీవిత విశేషాలపై విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో జమ్హాతే ఇస్లామీ హింద్ సంస్థ ప్రతినిధులు జిలానీ, అబ్దుల్ ఖాదర్, ఫజల్ అహ్మద్‌ఖాన్ పాల్గొన్నారు.

## ముగిసిన జోనల్ లెవల్ కబడ్డీ పోటీలు



జోనల్ లెవల్ కబడ్డీ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లు

మన్సూరాబాద్, సెప్టెంబర్ 13: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నాగోల్ జడ్పీహెచ్ఎస్‌లో రెండురోజుల పాటు నిర్వహించిన ఉప్పల్ జోనల్ లెవల్ కబడ్డీ అండర్ -14, అండర్ -17 పోటీలు శుక్రవారం ముగిశాయి. బాలుర విభాగం అండర్- 14, అండర్ -17 కబడ్డీ పోటీలో నాగోల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు విజయం సాధించారు. బాలికల విభాగంలో అండర్ -17లో ఉప్పల్ ప్రభుత్వ పాఠశాల ప్రథమ స్థానం, మహాత్మా జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాల ద్వితీయ స్థానం, అండర్ -14 విభాగంలో ఉప్పల్ సత్యసాయి పాఠశాల ప్రథమ స్థానం, ఉప్పల శ్రీనివాస స్కూల్ ద్వితీయ స్థానంలో నిలిచారు. నాగోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీదేవి, ఉప్పల్ జోనల్ ఎస్‌జీఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పద్మావతి, నోసా ప్రెసిడెంట్ కందికంటి కన్నాగౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల సత్యనారాయణ, డోనర్ కమిటీ సభ్యులు జిల్కపల్లె శ్రీనివాస్‌రెడ్డి, అనంతుల శ్రీనివాస్‌రెడ్డి, పల్లె లింగంగౌడ్, నాల్ల ఉమా మహేశ్వర్ గుప్త, బొడ్డుపల్లి మహేందర్, సహదేవ్, ఫిజికల్ డైరెక్టర్లు శంకర్, మమత, ఉపాధ్యాయులు రవికుమార్, విమల విజేతలకు బహుమతులను అందజేశారు.

### సైకోకిల్లర్ దంపతులకు
### యావజ్జీవకారాగార శిక్ష

రంగారెడ్డి జిల్లా కోర్టులు, సెప్టెంబర్13 (నమస్తే తెలంగాణ): అమాయకురాలైన ఒంటరి మహిళను భార్య సాయంతో లైంగిక దాడి జరి పి హత్యచేసిన నిందితులైన కురువ స్వామి అలియాస్ రవి, కురువ నర్సమ్మలకు యావజ్జీవ కారాగార శిక్ష , మూడువందల జరిమానా విధిస్తూ రంగారెడ్డి జిల్లా మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి పట్టాభి రామారావు తీర్పునిచ్చారు. అదనపు పీపీ రాజిరెడ్డి కథనం ప్రకారం.. వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలంలోని జన గాం గ్రామానికి చెందిన కురవ స్వామి అదే జిల్లాకు చెందిన నర్సమ్మతో కలిసి ఐడీఏబొల్లారంలోని వైఎస్సార్‌కాలనీలో ఉండేవాడు. కూలీ పనులు చేస్తూ జీవించేవారు. 2021 జూలై 25న దుండిగల్ పరిధిలోని మల్లంపేట లేబర్ అడ్డాకు వచ్చిన ఓ మహిళకు వారు పని ఉందని చెప్పి బైక్‌పై జిన్నారం మండలం మంత్రికుంట గ్రామపరిధిలోని నిర్జీవ ప్రదేశానికి తీసుకెళ్లి లైంగిక దాడి చేసి, హత్య చేశారు. నగదు, బంగారు నగలను తీసుకెళ్లారు. ఆ మహిళ సాయంత్రమైనా తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆమె కుమారుడు దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించారు. విచారణలో భాగంగా రవి, నర్సమ్మలకు పోలీసులు అదుపులోకి తీసుకోగా చేసిన నేరాన్ని అంగీకరించారు. వారిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు తదుపరి దర్యాప్తు నిర్వహించి కోర్టులో పలు సాంకేతిక ఆధారాలతో చార్జీషీట్ దాఖలు చేశారు. సైబరాబాద్ లైజన్ ఆఫీసర్ శివారెడ్డి కోర్టులో సాక్ష్యాలను ప్రవేశపెట్టగా పరిశీలించిన న్యాయస్థానం శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

**మరో కేసులో పదేండ్లు..**

శంకర్‌పల్లి పరిధిలో సింగాపురం గ్రామంలోని కల్లు కాంపౌండ్‌లో కల్లు తాగుతున్న మరో ఒంటరి మహిళను స్వామి అలియాస్ రవి, నర్సమ్మ టార్గెట్ చేశారు. ఆమెను 2021 జూలై 29న వారి బైక్‌పై బుల్కాపూర్ అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి లైంగిక చేసి.. గొంతు నులుమగా సదరు మహిళ అపస్మారక స్థితికి చేరగా.. మృతి చెందిందని భావించి..ఆమె వద్ద ఉన్న నగదు, బంగారాన్ని తీసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు. కాసేపటికే ఆ మహిళా మేల్కోని శంకర్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి.. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కోర్టులో చార్జీషీట్‌ను దాఖలు చేయగా.. సాక్ష్యాధారాలను పరిశీలించిన జడ్జి పదేండ్ల జైలుశిక్ష, మూడువందల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

# గణనాథుడికి విశేష పూజలు



బడంగ్‌పేట :ఎంపీ ఈటలకు బాలాపూర్ లడ్డును బహుకరిస్తున్న ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కళ్లెం నిరంజన్ రెడ్డి



దిల్‌సుఖ్‌నగర్‌లోని హైదరాబాద్ - రంగారెడ్డి జిల్లాల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వినాయక మండపంలో పూజలకు హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డిని అసోసియేషన్ గౌరవాధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, ఉత్సవ కమిటీ చైర్మన్ వూరే లక్ష్మణ్, అధ్యక్షుడు పొద్దటూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి రాముని రామనాథం, కోశాధికారి ఆమేటి శ్రీనివాస్ సన్మానించారు. **- మలక్‌పేట**



మోహన్‌నగర్ బాలాజీ కాలనీలో తిరంగా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన 54 అడుగుల కాలభైరవ ఉగ్రరూప మహాగణపతి



బాలాపూర్ గణనాథునికి పూజలు చేస్తున్న బడంగ్‌పేట శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, కుటుంబ సభ్యులు



పూజలు చేస్తున్న మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి



పూజల్లో పాల్గొన్న సైదాబాద్ డివిజన్ ఏసీపీ వెంకన్ననాయక్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్



జీవన్ జ్యోతి సంఘం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద భక్తులకు అన్నదానం చేస్తున్న సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్ రెడ్డి, సైదాబాద్ ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్

**- సైదాబాద్**



కమర్షియల్ ట్యాక్స్ కాలనీలో శివపుత్ర యూత్ అసోసియేషన్ గణనాథుడి వద్ద హోమం పూజలో ఆలయ కమిటీ సభ్యులు



పూజల్లో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా న్యాయమూర్తులు

ఆర్కేపురం : వాసవి కాలనీ నివాసుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయమూర్తులు నిష్కా పాత్రుడు, పెనుమల గోపిక నాగశ్రావ్య, సరూర్‌నగర్ సర్కిల్ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ మాధవరెడ్డి పూజలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గణేశ్ ఉత్సవ కమిటీ చైర్మన్ చిలుక ఉపేందర్‌రెడ్డి, కాలనీ అధ్యక్షులు గౌరీశెట్టి చంద్రశేఖర్, అంజయ్య, కృష్ణయ్య, జగన్, దామోదర్, అరుణ్, శంకర్,సుదర్శన్, అనిల్, వెంకటేశ్వర్లు, రమేశ్ పాల్గొన్నారు.



అక్బర్‌బాగ్ వినాయక మండపంలో .. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగాల హరిగౌడ్, బి. నర్సింహ, వంజరి వినోద్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణయాదవ్



గణపయ్యను నిమజ్జనానికి ఓ కుటుంబ సభ్యులు



మలక్‌పేట : గడ్డిఅన్నారం రాజీవ్ యూత్ కమ్యూనిటీ హాల్లో గణనాథుడి పూజలకు హాజరైన మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ పిడమర్తి నరేశ్



సహారా స్టేట్స్‌కాలనీలో సామూహిక కుంకుమార్చనలో పూజలు చేస్తున్న మహిళలు

**IN THE COURT OF THE III ADDL JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT, AT : L.B.NAGAR**

**O.S.No. 596 of 2024**

Between:
1. Kaza Ravi Kiran, S/o.Late Kaza Anjaneyulu
2. Kaza Samatha, D/o. Late Kaza Anjaneyulu, W/o.Vikram Sharma
3. Kaza Mamatha, D/o. Late Kaza Anjaneyulu, W/o.Revanth Ravipati
All are R/o.H.No.11-6-208, Pochamma Bagh, Saroornagar, Saroornagar Mandal, R.R.District. ...Plaintiffs

AND

1. The Tahsildar, Saroornagar Mandal, Ranga Reddy District.
2. All concerned. ...Defendants

To
All concerned

Know all men by these presents that the plaintiffs Kaza Ravi Kiran & others had filed the above suit against the Tahsildar, Saroornagar Mandal, R.R.District and All concerned for declaring them as legal heirs of deceased Late Kaza Anjaneyulu, vide O.S.No.596 of 2024 on the file of the Hon'ble III Addl. Junior Civil Judge, R.R.District at L.B.Nagar. The said case is posted to 24-9-2024. Hence, all concerned are hereby informed to appear before above said Hon'ble court on the aforesaid date, if they have any objection.

**Sd/- G. SATHYAVEER REDDY**
Advocate.